క్లుప్తంగా

రెండో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



ర్యాండమైజేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకుడు ప్రమోద్‌కుమార్

పార్వతీపురం: సాధారణ ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గంలో ఈవీఎంల వినియోగానికి రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను బుధవారం అధికారులు పూర్తిచేశారు. పార్వతీపురం నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి పోటీలో నిలిచిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో ఈ ప్రక్రియను నిర్వహించారు. ఎన్నికల పరిశీలకులు ప్రమోద్‌కుమార్ మెహర్ధ ర్యాండమైజేషన్‌ను పర్యవేక్షించారు. అభ్యర్థులందరికీ సంబంధిత మ్యాపింగ్ జాబితాను అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ, పార్వతీపురం ఎన్నికల అధికారి హేమలత, రాజకీయ పార్టీల అభ్యర్థులు పాల్గొన్నారు.
సాలూరు: సాలూరు అసెంబ్లీ ఎన్నికకు సంబంధించి ఈవీఎంల రెండో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ బుధవారం పూర్తయింది. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీఓ విష్ణుచరణ్, పోటీలో ఉన్న అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టారు. అనంతరం ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై ఇస్తున్న శిక్షణను ఆర్వో పరిశీలించారు.

మనవడి వైద్యం కోసం సీఎంకు వినతి

చీపురుపల్లి: మనవడి వైద్యం కోసం ముఖ్యమంత్రిని కలిసి వినతి ఇచ్చేందుకు సీతానగరం మండలం కాశీపేటకు చెందిన జయమ్మ బొబ్బిలిలో బుధవారం జరిగిన సీఎం సభకు వచ్చింది. సమావేశం ముగించుకుని తిరిగి వెళ్తున్న సమయంలో వినతి పత్రంతో రోడ్డు పక్కన నిలుచుని ఉన్న జయమ్మను చూచిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తన సెక్యూరిటీ సిబ్బందిని ఆమె వద్దకు పంపించారు. ఆమె వద్ద ఉన్న వినతిపత్రం తీసుకుని సీఎం సహాయక సిబ్బందికి అందజేశారు. దీంతో ఆమె చాలా సంతోషించింది. తన వినతి సీఎంకు చేరిందని, తప్పకుండా తన మనవడు ఏసుబాబు వైద్యం కోసం సాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేసింది.

78 మందికి వైద్య సేవలు

పార్వతీపురంటౌన్: మండలంలోని బాలగుడబ గ్రామంలో బుధవారం 'ఫ్యామిలీ ఫిజీషియన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని సుమారు 78 మందికి వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేసినట్లు వైద్యాధికారి శ్రీకాంత్ తెలిపారు. అనంతరం గ్రామంలో దీర్ఘకాలిక రోగులకు, వృద్ధులు, గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య సేవలందించినట్లు చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నెలకు రెండుసార్లు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరంలో వైద్య సిబ్బంది, 104 వాహన సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు సేవలందించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

పార్వతీపురంటౌన్: పార్వతీపురం, కొమరాడ మండలాల పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ మురళీకృష్ణ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. ఎలక్ట్రికల్ లైన్ వర్క్ కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంతం, రాయగడ రోడ్డు, ఓల్డ్ బస్టాండ్, బందంవారి వీధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.

మేమంతా జగనన్న వెంటే..



జగనన్నకు సంఘీభావం తెలియజేస్తున్న నీలకంఠాపురం మహిళలు

సీతానగరం: మండలంలోని నీలకంఠాపురం గ్రామానికి చెందిన మహిళలు సీఎం జగన్‌కు, ఎమ్మెల్యే జోగారావుకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఎమ్మెల్యే జోగారావు బుధవారం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన మహిళలంతా ఆయనకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. జగనన్న ప్రభుత్వంలో మా కుటుంబాలకు ఎంతో మేలు జరిగిందని, ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆయన రుణం తీర్చుకుంటామని అన్నారు.

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వద్దు

పార్వతీపురంటౌన్: పోలింగ్ నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పోలింగ్ నిర్వహించాలని ఆర్డీఓ, పార్వతీపురం నియోజకవర్గ ఎన్నికల అధికారి హేమలత అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆడిటోరియంలో ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల విధుల నిర్వహణపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.ఆనందరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో పెదంకలాం



ఆధునిక హంగులతో పీహెచ్‌సీ



పెదంకలాం గ్రామ సచివాలయం

- గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేత
- నాడు–నేడుతో కొత్తరూపు సంతరించుకున్న పాఠశాల, పీహెచ్‌సీ
- ఇది కదా అభివృద్ధి, సంక్షేమం



రైతుభరోసా కేంద్రం



ఓవర్‌హెడ్ ట్యాంక్

సీతానగరం: ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందించారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించారు. కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఫలితంగా ఐదేళ్లలో పేదల జీవితాల్లో పురోగతి, పల్లెల్లో ప్రగతి సంతరించుకుంది. ఒకప్పుడు కనీస వసతులకు నోచుకోని పెదంకలాం గ్రామంలో నేడు సీసీరోడ్లు, డ్రైనేజీలు, ఇంటింటికీ తాగునీటి కుళాయిలు, విద్య, వైద్యం, తదితర అన్ని సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో ప్రభుత్వ సేవల కోసం మండల కేంద్రానికి వెళ్లాల్సిన పని తప్పింది. రైతుభరోసా కేంద్రం ఏర్పాటుతో రైతులకు గ్రామంలోనే నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుతున్నాయి. పింఛన్లు, పథకాలు, వైద్య సేవలు అన్నీ ఇంటి వద్దే అందుతున్నాయి. నాడు–నేడుతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించారు. ఆంగ్ల మాధ్యమం, డిజిటల్ విధానంలో విద్యాబోధన అందిస్తున్నారు. జలజీవన్ మిషన్ నిధులు రూ.15 లక్షలతో ఇంటింటికీ తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు, జీజీఎంపీ నిధులతో గ్రామంలో సీసీరోడ్లు, కాలువలు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టారు. రూ.30 లక్షలలో పీహెచ్‌సీ భవనం ఆధునీకరణ పనులు చేపట్టారు. గ్రామంలో అర్హులైన నిరుపేదలకు జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు మంజూరు చేయడంతో పేదల సొంతింటి కల నెరవేరింది.

స్థానికంగానే అన్ని ప్రభుత్వ సేవలు



గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించడంతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. సీసీ రోడ్లు, కాలువలు నిర్మించారు. రక్షిత పథకం నిర్మాణంతో గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారమైంది. ప్రభుత్వ సేవలన్నీ స్థానికంగానే అందుతున్నాయి. ఈ ఐదేళ్లలో మా ఊరు ఎంతో అభివృద్ధి చెందింది.

– బలగ వెంకటనాయుడు, పెదంకలాం, సీతానగరం మండలం

సొంతింటి కల నెరవేరింది



గత ప్రభుత్వం పేదలకు ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చినా నెరవేర్చలేదు. కానీ జగనన్న ప్రభుత్వం వచ్చాక మాలాంటి పేదలకు ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సాయం అందించారు. మా సొంతింటి కల నెరవేరింది. మా కుటుంబానికి అండగా నిలిచిన జగనన్నకు మేమంతా అండగా ఉంటాం.

– పి.శంకరరావు, పెదంకలాం

మౌలిక వసతుల కల్పన అభినందనీయం



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గ్రామస్తుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టారు. మౌలిక సదుపాయాలు కల్పించారు. మా ఊర్లో గత కొన్నేళ్లుగా వేధిస్తున్న తాగునీటి సమస్య పరిష్కారమైంది. ఇంటి స్థలం, ఇల్లు కేటాయించడంతో సొంతింటి కల నెరవేరింది. మాకు ఇన్ని చేసిన జగనన్నకు ఓటు వేసి రుణం తీర్చుకుంటాం.

– వంగపండు పరశురాం, పెదంకలాం

ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి రాజన్నదొరను గెలిపించండి



సాలూరు రూరల్: ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గిరిజన నాయకులు

మక్కువ: మండలంలోని తోటవలస, కవిరిపల్లి మరిపివలస గ్రామాల్లో జెడ్పీటీసీ, బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకుడు మావుడి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గత టీడీపీ ప్రభుత్వానికి, వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలనకు మధ్య తేడాలను వివరించారు. టీడీపీ ప్రజలను మోసం చేస్తే.. వైఎస్సార్‌సీపీ మంచి చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా రాజన్నదొరను, ఎంపీగా తనూజారాణిని గెలిపించాలని, జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బెల్లాన కృష్ణమూర్తి, శంబంగి హరికృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు పెంట సంజీవునాయుడు, విశ్వేశ్వరరావు, ముత్యాలు, మరిపి రామకృష్ణ, చప్ప సూర్యనారాయణ, మధు, శ్రీరాములునాయుడు, సత్యనారాయణ, నారాయణరావు, జుమ్ము సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.
సాలూరు రూరల్: మండలంలోని ప్రతీ గిరిజనుడు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రాజన్నదొరను భారీ మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దండి శ్రీను కోరారు. కొదమ పంచాయతీ పరిధి పాయిమల, సిరివర, చింతామల గ్రామాల్లో బుధవారం రాజన్నదొరకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గిరిజనులకు రాజన్నదొర చేసిన మేలును వివరించారు. జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు నేరుగా ఇంటి వద్దకే చేరవేశారని, గిరిజన గ్రామాలకు రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించారని అన్నారు. మంచి చేసిన ముఖ్యమంత్రిని మళ్లీ అధికారంలోకి తెచ్చుకుందామన్నారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు చోడిపల్లి బీసు, గెమ్మెల బోడి, సీదరపు నూకయ్య, కొండతామర నరసింహులు, రోహిణి చత్రు, తదితరులు పాల్గొన్నారు.



సాలూరు రూరల్: ఇంటింటా ఎన్నికల ప్రచారం చేస్తున్న జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ రెడ్డి పద్మావతి



మక్కువ: మరిపివలసలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ శ్రీనివాసరావు, రంగునాయుడు

మాయల మాంత్రికుడు చంద్రబాబు

టీడీపీ అధినాయకుడు చంద్రబాబునాయుడు మాయల మాంత్రికుడని, ఆయనకు ఓటు వేస్తే సంక్షేమ పథకాలు మరిచిపోవాల్సిందేనని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ రెడ్డి పద్మావతి అన్నారు. సారిక పంచాయతీ దండిగాం, మిర్తిగుర్తివలస, సారిక గ్రామాల్లో బుధవారం రాజన్నదొరకు మద్దతుగా ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. చంద్రబాబు ప్రకటించిన హామీలు నమ్మి మోసపోవద్దని కోరారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రాజన్నదొర ఎమ్మెల్యేగా, తనూజారాణిని ఎంపీగా గెలిపించాలని కోరారు.

సీఎం జగన్‌తోనే జనరంజక పాలన



18వ వార్డులో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే జోగారావు

- ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించండి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు



ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురంటౌన్: జనరంజక పాలన సీఎం జగన్‌తోనే సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. పట్టణంలోని 18వ వార్డులో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్, మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, ఆదినారాయణ, స్థానిక నాయకులు, ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. గడపగడపకు వెళ్లి ఐదేళ్లలో అందించిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. సంక్షేమ పథకాలను అర్హుల ఇంటి వద్దకే అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అవ్వాతాతల పింఛన్ల విషయంతో చంద్రబాబు విషపూరిత కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. బూటకపు హామీలతో ప్రజలను మోసం చేసేందుకు కూటమి నేతలు వస్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో మీరంతా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, జేసీఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, వివిధ వార్డుల కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికుల ఐక్యతతోనే హక్కుల పరిరక్షణ

- ఘనంగా కార్మిక దినోత్సవం
- రెపరెపలాడిన అరుణ పతాకం



పార్వతీపురంటౌన్: పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న వామపక్ష నాయకులు



బలిజిపేట: సీఐటీయూ కార్యాలయం వద్ద పతాకావిష్కరణ చేస్తున్న నాయకులు, కార్మికులు



సీతానగరం: ఎర్ర జెండాను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు కృష్ణమూర్తి

సీతానగరం: మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా నాయకుడు వెంకటరమణ కార్మిక పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల సాధనకు పోరాటం చేసిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జయంతి రోజున మేడే ఉత్సవాలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులంతా పనికి తగిన వేతనం, హక్కుల సాధనకు సమష్టిగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ, శంకరరావు, సీఐటీయూ నాయకులు వెంకటరమణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఈశ్వరరావు, ఆర్‌పీ రమణమూర్తి, జిల్లా నాయకులు ఆర్.లక్ష్మున్నాయుడు, రామలక్ష్మి పాల్గొన్నారు.
పార్వతీపురంటౌన్: ఐఎఫ్‌టీయూ, ఏఐకేఎంఎస్ సంఘాల ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. బెలగాం జంక్షన్‌లో ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ బొత్స నరసింగరావు కార్మిక జెండాను ఎగురవేసి, అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం బెలగాం జంక్షన్ నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. అక్కడ వర్తక కళాసీ సంఘం అధ్యక్షుడు కామ్రేడ్ గేదెల సర్వేశ్వరరావు కార్మిక పతాకాన్ని ఎగురవేశారు. అరుణోదయ కళాకారులు విప్లవ గీతాలు ఆలపించారు. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కార్మికులు, కర్షకులు, ప్రజాస్వామ్యవాదులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.
బలిజిపేట: మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయం వద్ద మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ సీనియర్ నాయకుడు గేదెల సత్యనారాయణ కార్మిక పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. లక్షల మంది శ్రమజీవుల రక్తతర్పణాలు, వందల మంది బలిదానాల నుంచి ఆవిర్భవించిన అరుణోదయం కార్మిక దినమన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని, హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్మథరావు, వివిధ సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.
మక్కువ: మండల కేంద్రం మక్కువలో బుధవారం కళాసీ సంఘం నాయుకులు, సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. కళాసీ సంఘం నాయుకులు ఎం.గోపాలం, వద్ది సూరిబాబు, బూరాడగౌరు, ఆలుమూరు అప్పారావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్.వై.నాయుడు, నాయకులు దాలమ్మ, కృష్ణ, ప్రభాకర్, సింహాచలం, పవన్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన అందించాం..

- ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించండి
- బంగారమ్మపేటలో రాజన్నదొర ప్రచారం



మంత్రి రాజన్నదొరకు హారతిచ్చి స్వాగతం పలుకుతున్న మహిళ



రాజన్నదొరను ఆశీర్వదిస్తున్న వృద్ధురాలు



రాజన్నదొరకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న పోతల సింహాచలం కుటుంబ సభ్యులు



ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

సాలూరు: ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగన్‌మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా ఆశీర్వదించి ప్రజా సంక్షేమ పాలనకు పట్టం కట్టాలని డిప్యూటీ సీఎం, సాలూరు అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పీడిక రాజన్నదొర కోరారు. పట్టణంలోని 25వ వార్డు బంగారమ్మపేటలో స్థానిక కౌన్సిలర్ సింగారపు ఈశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా స్థానికంగా ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామానికి విచ్చేసిన రాజన్నదొరకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చి ఆశీర్వదించారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన మేలును వివరించారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రజలకు మంచి చేయడమే జగన్‌మోహన్‌రెడ్డి అజెండా అయితే, మోసం చేయడం చంద్రబాబు అజెండా అని విమర్శించారు. ఎన్నికల వేళ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు టీడీపీ నాయకులు వస్తున్నారని, వారి మాటలు నమ్మొద్దని సూచించారు. ఈ ప్రభుత్వంలో మీకు మేలు జరిగిందని అనిపిస్తే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, తనూజారాణిని ఎంపీగా గెలిపించాలని కోరారు. రాజన్నదొర వెంట పార్టీ వంగపండు అప్పలనాయుడు, జర్జాపు సూరిబాబు, గిరి రఘు, కర్రి అప్పలస్వామి, పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చారు. జై జగన్ నినాదాలతో గ్రామం మార్మోగింది. వైఎస్సార్‌సీపీ పాటలకు యువత ఉత్సాహంగా డాన్సులు చేశారు.

రాజన్నా.. నీ మేలు మరువలేం

సాలూరు: ఎన్నికల ప్రచారానికి బంగారమ్మపేట వచ్చిన రాజన్నదొరను గ్రామానికి చెందిన పోతల సింహాచలం కుటుంబ సభ్యులు, స్థానిక యువత కృతజ్ఞతలు తెలిపారు. 'సికెల్‌సెల్ ఎనీమియాతో బాధపడుతున్న మా ఇద్దరు పిల్లలకు వైద్య సేవలతో పాటు ఒక్కొక్కరికీ పది వేలు పింఛన్ ఇచ్చి మా కుటుంబాన్ని ఆదుకున్నారు. రాజన్నా నీ మేలు, జగనన్న మేలు మరువలేం' అంటూ పోతల సింహాచలం రాజన్నదొరకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, విద్యాకానుక, తదితర పథకాలు అమలు చేస్తూ.. మా చదువులకు సాయం చేస్తున్న మా జగన్ మామయ్యకు కృతజ్ఞతలు తెలియజేయండంటూ స్థానిక యువత రాజన్నదొరతో అన్నారు.

ప్రజా శ్రేయస్సే వైఎస్సార్‌సీపీ లక్ష్యం

- తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్



గలావల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న మామిడి శ్రీకాంత్, నాయకులు

బలిజిపేట: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ లక్ష్యమని, సంక్షేమ పాలన అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా మద్దతుగా నిలవాలని తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామి డి శ్రీకాంత్ కోరారు. మండలంలోని గలావల్లిలో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలను అమలు చేశారన్నారు. గ్రామాలను అభివృద్ధి చేసి గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చారన్నారు. అటువంటి నాయకుడిని మరోసారి సీఎంను చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అలజంగి జోగారావును ఎమ్మెల్యేగా, తనూజారాణిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, ఎంపీపీ నాగమణి, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, దాసరి కార్పొరేషన్ చైర్‌పర్సన్ రమాదేవి, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు గంగయ్య, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు దుర్గేశ్వరి, జేఏసీ కన్వీనర్ శ్రీరాములునాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు పకీరునాయుడు, జి.సత్యంనాయుడు, మాధవనాయుడు, హరి, కామినాయుడు, ఎ.సుధ, సన్యాసినాయుడు, కె.గోవింద పాల్గొన్నారు.